పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# దేవాలయపు అధికారి యేసును దర్శించుట


వ్రాసిన వారు: Edward Hughes

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

వివరించిన వారు: Byron Unger; Lazarus

దత్తత చేసుకున్న వారు: M. Maillot; Sarah S.



కథ 41 నుండ 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


**తెలుగు** Telugu

ఒకరోజు యేసు దేవాలయములో ఎడ్లను పావురములను అమ్మువారిని, రూకలు మార్చువారిని చూచాడు. వారు దేవుని మందిరమును అపవిత్రపరుస్తున్నారు.



1

యేసు త్రాళ్ళతో కొరడాలను చేసి అమ్మువారిని దేవాలయములోనుండి తోలివేసి, అమ్మువారితో–వీటిని ఇక్కడనుండి తీసుకొనిపొండి; నాతండ్రి ఇంటిని వ్యాపారపుటిల్లుగా చేయకుడి అని వారితో అన్నాడు. యేసు తన తండ్రి ఇంటిని ఎంతో ప్రేమించాడు.



2


నీవు ఏ అధికారంతో ఈ కార్యమును చేస్తున్నావో దానికి ఒక సూచకక్రియను చూపించమని యూదులు యేసు శోధించారు. అందుకు యేసు వారితో ఈ దేవాలయమును పడగొట్టండి, మూడు దినములలో దానిని నేను లేపుతాను అని అన్నాడు.
3
ఇది అసాధ్యం, నీవు మూడు దినములలో ఎలా లేపుతావు, ఈ దేవాలయమును నలువది సంవత్సరములు కట్టారు అని వారు యేసుతో అన్నారు.
4
కాని యేసు తన శరీరమను దేవాలయమును గురించి మాట్లాడాడు, యేసు సిలువ వేయబడి చనిపోయినప్పటికి, మూడవ దినమున తండ్రి ఆయనను మరణము నుండి లేపుతాడు.
5
యూదుల అధికారియైన నీకొదేము అను ఒక మనుష్యుడు యేసు వద్దకు దేవుని గురించి తెలుసుకొనుటకు రాత్రిసమయంలో వచ్చాడు. యేసు దేవుని చేత పంపబడినవాడని నీకొదేము గ్రహించాడు.
6
ఒకడు క్రొత్తగా జన్మించితేగాని దేవుని రాజ్యములో ప్రవేశించలేడని యేసు నీకొదేముతో అన్నాడు. నీకొదేము ఈవిషయాన్ని అర్థం చేసుకోలేక ముసలి వాడైన మనుష్యుడు ఏలాగు మరలా జన్మించగలడు? అని యేసును ప్రశ్నించాడు.
7
ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయైయున్నదని యేసు నీకొదేముకు బోధించాడు. దేవుని ఆత్మ గాలిని వలె యున్నది. నీవు దాని శబ్దమును మాత్రమే వినగలవు గాని అది ఎక్కడనుండి వచ్చునో ఎక్కడికిపోవునో నీకు తెలియదు.
8


అరణ్యములో ఇశ్రాయేలీయులు మోషేపై సణుగుతూ, మాకు ఆహారం
లేదు, నీళ్ళులేవు, రుచిలేని ఈ అన్నము మాకు అసహ్యమైనదని
వారు మాట్లాడిన సంగతిని యేసు నీకొదేముకు చెప్పాడు.
9


వారు పాపము చేసి దేవునికి కోపము
పుట్టించారు. దేవుడు వారి మధ్యకు
విషసర్పములను పంపించాడు. అవి
కరచుట చేత అనేకులు మరణించారు.
10


“మేము దేవునికి వ్యతిరేఖముగా
పాపము చేశాము” మా విషయమై
దేవుని వేడుకొమ్మని వారు మోషేను
బ్రతిమాలారు. మోషే ప్రజలకొరకు
దేవునికి ప్రార్ధన చేశాడు. అయినను
దేవుడు ఆ సర్పములను వారి
మధ్యనుండి తొలగించలేదు.
11


అందుకు దేవుడు మోషేతో-నీవు తాపకరమైన
సర్పము వంటి ప్రతిమను చేయించి స్తంభము
మీద పెట్టు; అప్పుడు కరవబడిన ప్రతివాడు
దానివైపుచూచి బ్రతుకుతాడు అని సెలవిచ్చాడు.
మోషే ఒక ఇత్తడి సర్పమును చేయించి
స్తంభము మీద పెట్టాడు. సర్పపుకాటు తినిన
ప్రతిఒక్కరూ దానిని చూచి బ్రతికారు.
12


యేసు
నీకొదేముతో-అరణ్యములో
మోషే సర్పమును ఏలాగు
ఎత్తెనో, ఆలాగే
మనుష్యకుమారుడు
ఎత్తబడవలెను అని
అన్నాడు.
13


యేసు పాపులకొరకు
తాను పొందబోవు సిలువ
మరణమును గూర్చి
నీకొదేముతో
మాట్లాడాడు.
14













దేవాలయపు అధికారి యేసును దర్శించుట

ఈ కథను మనము బైబిలులో

యోహాను **2-3,** సంఖ్యాకాండము **21** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విధముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!